# సిపిఐ బహిరంగ సభకు వాహనాల ర్యాలీ



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఆదివారం ఖమ్మంలో జరిగే సీపీఐ పార్టీ శతాబ్ది ముగింపు భారీ బహిరంగ సభకు మండలం నుండి వాహనాలలో పెద్ద ఎత్తున సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు బయల్దేరగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, మండల కార్యదర్శి కావటి యాదగిరి పార్టీ జెండా ఊపి వాహనాల ర్యాలీని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మల్లేశం, మండల నాయకులు సోమయ్య, మురళి, వెంకటేశ్వర్లు, అంజయ్య, సోమయ్య, అశోక్, కీర్తిక, వెంకటయ్య, ఎల్లయ్య, దావీదు, దయాకర్, మహేందర్, శ్రీకాంత్, గణేష్, ప్రవీణ్, సుధాకర్, మహేందర్, ఏలియా, తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 19 జనవరి, 2026 | పేజీలు : 04


# భారత గడ్డపై సిపిఐ వందేళ్ళ ముగింపు వేడుకలు

### ఖమ్మం తరలి వెళ్లిన సిపిఐ పార్టీ శ్రేణులు
### సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

ఖమ్మంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల ముగింపు వేడుకలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి సిపిఐ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఖమ్మంలో జరిగే 100 ఏళ్ళ ముగింపు బహిరంగ సభకు రాజ్ కుమార్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. భారత గడ్డపై మొట్టమొద టిసారి ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఐ దశాబ్ది ఉత్సవాల ముగింపు సభ అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.



మెయిన్‌లో




# భారీ బహిరంగ సభకు బయలుదేరిన సిపిఐ శ్రేణులు



**కేసముద్రం/ప్రజాపక్షం:** ఆదివారం ఖమ్మంలో నిర్వహించే సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు భారీబహిరంగ సభకు కేసముద్రం నుండి భారత కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్‌ల ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. భారత స్వాతంత్ర్యానికి ముందు నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసిన ఏకైక భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవడం గర్వ కారణమని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే సభ విజయవంతం చేయడానికి కేసముద్రం నుండి బయలుదేరిన 150 మంది నాయకులు, కార్యకర్తలకు కేసముద్రం సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్‌లు ధన్యవాదాలు తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు బయలుదేరిన వారిలో సిపిఐ నాయకులు కాసు సాయిచరణ్, వడ్డెబోయిన లక్ష్మీ నర్సయ్య, చొప్పరి వెంకటయ్య, దాసరి సాయిలు, పూజారి రవి, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# భక్తులతో కిక్కిరిసిన మేడారం

### రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా అధికారుల హడావుడి
### ఆర్‌టిసి బస్సులు లేక భక్తుల ఇబ్బందులు

**ప్రజాపక్షం/ములుగు:** తెలంగాణ కుంభమేళగా పేరు గాంచిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఈ నెల 28 నుండి 31 వరకు జరుగుతున్న దృష్ట్యా భక్తులు ముందస్తుగా మొక్కులు చెల్లించుకుంటున్నారు. వరుసగా సంక్రాంతి సెలవులు రావడంతో పాటు వారాంతపు సెలవు ఆదివారం కావడంతో భక్తులు తమ కుటుంబ సమేతంగా ఆర్‌టిసి బస్సులు ఇతర ప్రయివేట్ వాహనాలలో భారీగా తరలివచ్చారు. తాడ్వాయి నుండి మేడారంర వరకు జిన్నేల తోగు వరుక 16 కిలోమీటర్ల మేర ప్రధాన రహదారికి ఇరువైపులా వాహనాలను నిలిపివేసి చెట్ల కింద విడిది ఏర్పాటు చేసుకొని కోళ్లు మేకలు, గొర్రెలు పొట్టేలు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి బంధుమిత్రులతో జాతరను జరుపుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్ట్యా పోలీస్ దిగ్బంధంలో మేడారం పరిసర ప్రాంతాలు కొన్ని దారులను పోలీసులు మూసివేయడంతో భక్తులకు రాకపోకల సందర్భంగా ఇబ్బందులు ఏర్పడ్డాయి. అదే విధంగా సమయపాలన పాటించకుండా ఆర్‌టిసి బస్సులు రావడంతో భక్తులకు సరిపోను బస్సులు లేకపోవడంతో వచ్చిన బస్సులలో భక్తులు కిక్కిరిసిపోయారు. కొన్ని సందర్భాలలో ఆర్‌టిసి సిబ్బందితో భక్తులు తీవ్ర వాగ్వివాదానికి దిగారు. భక్తులు జంపన్న వాగులో జలకాటలు ఆడి దేవతలకు పోటీపడి దర్శనాలు చేసుకోవడంతో ఆలయం మొత్తం కిక్కిరిసిపోయింది. భక్తులు తమ ఎత్తు బెల్లం, బంగారం, టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు రద్దీని దృష్టిలో పెట్టుకొని పోలీసులు సమ్మక్క సారలమ్మ గద్దెల లోపలికి వెళ్ల వేయకుండా గేట్లు మూసివేయడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేసిన భక్తులు బయట చేరి మొక్కులు చెల్లించుకొని పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. వివిధ గ్రామాల నుండి మహిళా సంఘాల సభ్యులను ఐకెపి డిఆర్‌డిఏ ఉద్యోగులు, మహిళలను ప్రత్యేక వాహనాలలో తరలించారు. తెలంగాణ సంస్కృతి సారథి కళాకారులు తమ గేయాలను పాటలు పాడి భక్తులను మంత్రముగ్దులను చేశారు.



## రాములు కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని నారబోయిన గూడెం గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న సిబ్బంది రాములు అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబానికి సర్పంచ్ ముడావత్ సోమయ్య, టీవీవీవో పాలకుర్తి యూనిట్ అధ్యక్షుడు బక్క మహేష్లు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శులు బండి పరుశరాములు, చంద్రశేఖర్, ఉప సర్పంచ్ గోరియా, నాయకులు బిక్షపతి, గ్రామ పంచాయితి సిబ్బంది పాష, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం



ప్రజాపక్షం/జఫర్గడ్: క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో క్రీడా ప్రాంగణంలో లైటింగ్ ఏర్పాటుచేయడం ఎంతో గొప్ప విషయమని హిమ్మత్ నగర్ గ్రామ సర్పంచ్ కదురూరి మమత సోమయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిమ్మత్ నగర్ గ్రామ వాలీబాల్ టీం యువతకు గ్రౌండ్ లైటింగ్ లైట్ కోసం రూ.70వేలు మెరుగు ఉమరమేష్గౌడ్ ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ నీలమ్మ సోమిరెడ్డి, నాయకులు అనిత, వాలీబాల్ యూత్ అధ్యక్షుడు నాగరాజు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 30వ వర్ధంతి నివాళులర్పించిన: గణేష్



ప్రజాపక్షం/గణపురం: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం గణపురం మండల కేంద్రం లోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షులు ఆరెపి గణేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఒరుగంటి కృష్ణ, మాజీ ఎంపిటిసి వడ్లకొండ నారాయణ, మండల అధికార ప్రతినిధి మామిళ్ళ మల్లికార్జున్, సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రదీప్ ముదిరాజ్ నాయకులు ముప్పిడి శంకర్, తక్కళ్లపల్లి దేవేందర్ రావు, సల్వాది సదయ్య,బోల్ల శ్రీకాంత్ ముదిరాజ్, బొడిగె శివ, మచ్చిక రక్షిత్ పాల్గొన్నారు.

## ముగిసిన ఆటల పోటీలు



ప్రజాపక్షం/సంగెం: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని లోహిత గ్రామంలో స్థానిక సర్పంచ్ బొమ్మెర నగేష్ ఆధ్వర్యంలో మహిళలకు ఖోఖో, కబడ్డీ, ఛైర్ ఆటలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, వీఓఏలు, గ్రామపెద్దలు, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **దుగ్గొండిలో..** సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మద్రిపల్లిలో కీ.శే పొన్నాల సంజీవరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పొన్నాల గణేష్ ఎడ్ల పందాలు, తాడు గుంజుట, స్లో బైక్ రేస్, మహిళలకు ఖోఖో, పిల్లలకు మ్యూజికల్ ఛైర్, కుప్పి గంతుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందచేశారు. ఎడ్ల పందెంలో మొదటి బహుమతి బొల్లం శ్రీకాంత్, రెండో విజేత, మూడవ సుధాకర్రెడ్డి, తాడు లాగుట మొదటి వంగ రాజేష్ టీమ్, రెండవ ఎల్లారెడ్డి టీమ్, ఖోఖో మొదటి గొర్రె అఖిల టీమ్, రెండో కుక్కముడి అపర్ణ టీమ్, స్లో బైక్ రేస్లో మొదటి ఒడ్డూరి శివాజీ, రెండో గొర్రె మణికంఠ, మ్యూజికల్ ఛైర్లో మొదటి నిహాల్, రెండో వర్షత్, అమ్మాయిల కేటగిరిలో మొదటి కూకట్ల సాయి ప్రియ, రెండో వెన్నెల, కుప్పి గంతులు వెన్నెల, వైష్ణవి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పొన్నాల గణేష్, పెండ్లి రవి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు స్వామి, కాంగ్రెస్ అధ్యక్షుడు రవికుమార్, బీజేపీ అధ్యక్షుడు దూడలు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రమేశ్, కిషోర్, ఎరుకల ప్రశాంత్, కుక్కముడి రమేశ్, యార సాయికుమార్ పాల్గొన్నారు.

## 28న అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మ జాతర



ప్రజాపక్షం/వరంగల్ : ఈనెల 28 నుంచి దామెరగుట్ట వద్ద గల అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు జాతర ఛైర్మన్ కోడూరి బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 28న సాయంత్రం సారలమ్మ దేవత గద్దెకు వస్తుందని, 29న సమ్మక్క గద్దెకు వస్తుందని, 30న లక్ష్మీ దేవతకు ఒడువాల బియ్యం సమర్పిస్తారని, 31న సమ్మక్క సారలమ్మలు వన ప్రవేశం చేస్తారన్నారు. ఈ జాతరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, దేవాదాయ శాఖ సహకారంతో జాతరలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జాతరకు రెండు లక్షలకు పైగా భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకుంటారన్నారు. జాతరకు సకల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ధర్మకర్తలు దాసి రాందేవ్, బైరి నాగరాజు, బైరి హరినాథ్, ఆవునూరి రాంమూర్తి, ఆవునూరి సంతోష్, చింత ప్రకాష్, నక్క కొమురెల్లి, కాయిత రాజు, రాజారావు స్వామి, చీమల రాజ్కుమార్, మైదం శ్రీవిద్య, నాగపూరి రాజయ్యతోపాటు దేవాలయ ఈవో మిట్టపెల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



ప్రజాపక్షం/మంగపేట: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు దివంగత నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలను ఆదివారం మంగపేట మండల కమ్మ సంఘం ఎన్టీఆర్ అభిమానులు టీడీపీ అభిమానుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వాడగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని గంపోనిగూడెంలో ఎన్టీఆర్ చిత్రపటానికి వాడగూడెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీ గణపతి దేవ కాకతీయ కమ్మ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు సూరపనేని నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మంగపేట మండల అధ్యక్షుడు భవనం శ్రీనివాసరెడ్డి పలువురు ఎన్టీఆర్ అభిమానులు మాట్లాడుతూ నిరుపేదల ఆరాధ్యుడు ఎన్టీఆర్ అని తెలుగు జాతి ఔన్నత్యాన్ని ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన మహనీయుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం తెలంగాణ సమాజాన్ని పట్టిపీడిస్తున్న పటేల్ పట్వారి వ్యవస్థ నిర్మూలన మండల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన, స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు, బీసీ సాధికారత, ఎస్సీ ఎస్టీ మైనార్టీ పథకాలు, ఆడపడుచులకు ఆస్తిలో సమాన హక్కు, మహిళా రిజర్వేషన్లు బలపరిచిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుంది. సినీ, రాజకీయ రంగాల్లో మకుటం లేని మహారాజుగా నిలిచిన అన్న ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణపతి దేవ కాకతీయ కమ్మ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు సూరపనేని నాగేశ్వరరావు కమ్మ సంఘం నాయకులు, టీడీపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు కొత్త గోపాల్ రావు, కొత్త శ్రీనివాసరావు, భవనం శ్రీనివాసరెడ్డి, జాగర్లమూడి నాగేశ్వర రావు నర్ర శివప్రసాద్ ఎల్వీజీ.నాయుడు వల్లెపల్లి శివప్రసాద్ తోట రమేష్ నల్లూరి పద్మారావు బండ్ల మధు ప్రసాద్, మొర్తాల భాస్కరరెడ్డి, పోతుమర్తి రమేష్, దూళిపాల విజయ్, పోలిన హరిబాబు, యడ్లపల్లి నాగేశ్వర రావు, సోంపల్లి రామకోటేశ్వర రావు, గంటా రామారావు, నల్లూరి పేరయ్య, కంచర్ల రాంబాబు పాలేటి ఆంజనేయులు, పొన్నం రాంబాబు సోలిపురం కుమారస్వామి రెడ్డి, యర్రం నరేందర్ రెడ్డి, పొద ధర్మతేజ, కాకర్ల శ్రీనివాసరావు, గోదా శ్రీనివాసరెడ్డి, కాంద్రు నాగేశ్వరావు , ముళ్ళపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

## కుంటపల్లి సర్పంచ్ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



ప్రజాపక్షం/సంగెం: మండలంలోని కుంటపల్లి గ్రామ సర్పంచ్ పెంత సువర్ణ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం ఆసుపత్రికి వెళ్లి సర్పంచ్ సువర్ణను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సువర్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన సాయం ఏదైనా ఉంటే తన వంతు పూర్తి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధురాలు ఆత్మహత్య

ప్రజాపక్షం/బచ్చన్నపేట: తన వయసు పెరుగడం వలన పనులు చేసుకోలేక కుటుంబానికి భారం అవుతున్నాననే మనస్థాపంతో ఓ వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన చిన్నరాంచర్ల గ్రామంలో చోటు చేసుకుంది. మండలంలోని చిన్నరాంచర్ల గ్రామానికి చెందిన అచిన ఎల్లమ్మ (78) అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆదివారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో దూలానికి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కుమారుడు బాల మల్లయ్య పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజాపక్షం/జనగామ టౌన్: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ఆదివారం రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు: సర్పంచ్

ప్రజాపక్షం/గణపురం: యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా గణపురం మండల కేంద్రంలో నిర్వహించిన క్రికెట్ క్రీడల్లో గెలుపొందిన జట్లకు సర్పంచ్ దంపతులు బహుమతులు ప్రధానం చేశారు. క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన గణపురం 11 జట్టు కి ట్రోఫీ ని సర్పంచ్ రాధిక శ్రీనివాస్ అందజేయగా రన్నర్ గా నిలిచిన రాయల్ రైజర్స్ కి ట్రోఫీ ని ఉపసర్పంచ్ ఒరుగంటి కృష్ణ గౌడ్ అందజేశారు. అనంతరం నగదు బహుమతులు గణపురం 11 జట్టు కు 5016 (పెరుమాండ్ల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకర్థం రాయల్ రైజర్స్ జట్టు కి రూ.2016 లను సూర్యదేవర ప్రకాశం గుప్తా జ్ఞాపకర్థం అందజేశారు. స్పెషల్ ప్రైజ్ రూ. 2016 లను గోరంట్ల పూర్ణచందర్ అందజేశారు. ఈ కార్యక్రమం లో క్రీడాకారులు సాయి వర్ధన్, హఫీజ్, ఇమ్రాన్, అఖిల్, సురేందర్, వాజీత్, రాకేష్, వహీద్,తరుణ్, ముజ్జు, కార్తీక్, వెంకటేష్, సోన్ను, రోహన్, నాయకులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల కోసం కృషి చేసిన ఎన్టీఆర్

ప్రజాపక్షం/పాలకుర్తి: ఉమ్మడి ఏపీ మాజీ సీఎం ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి బడుగు, బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పించాడని టీడీపీ మండల అధ్యోఉడు గజ్జెల్లి వెంకన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు ఎల్లయ్య, రమేష్, బిక్షపతి, ఉపేందర్, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సొమ్ము కొల్లగొట్టిన అధికారులపై విచారణ చేపట్టాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్ము కొల్లగొట్టిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులపైన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పేరు మీద కోట్లాది రూపాయల మట్టి దందా చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులన్నారు. నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలీస్, రెవిన్యూ, మున్సిపాలిటీ, ఇరిగేషన్, మైనింగ్, ఐటిడిఏ అధికారులు కలిసి చేసిన మట్టి దందా అన్ని ఆధారాలను శాటిలైట్ ద్వారా బిఆర్ఎస్ పార్టీ సేకరించిందన్నారు. దీనిపైనా బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ద్వారా హైకోర్టులో ఫిల్ దాఖలు చేస్తుందన్నారు. నర్సంపేట మండలం రాజుపేట ఏజెన్సీ శివారు ముత్యాలమ్మ తండా గ్రామపంచాయతీ పరిధిలో మట్టిని తోడి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. మున్సిపాలిటీ అధికారులు, మైనింగ్ అధికారులు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు కూడా ఇందులో వాటాలు ఉన్నాయన్నారు. రాత్రంతా ఇతర ప్రాంతాలకు వందల టిప్పర్ల మొరం తరలిస్తూ దందా సాగిస్తున్నారు. పిసా చట్టం, 1/70చట్టాలకు తూట్లు పొడుస్తూ అధికార పార్టీ నాయకులు దందా కొనసాగిస్తున్నారు. ఒకే సిండికేట్ ద్వారానే జరగాలని చెప్పి మిగతా వాళ్లను మొరం తరలించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. దాడులు చేయడం, మహిళలను కొట్టడం, దూషించడం, పోలీసులు బెదిరించడం చేస్తున్నారన్నారు. దామెర చెరువులో లోతుగా మట్టి తవ్వడం వల్ల ఊటలు వచ్చి భవిష్యత్తులో మెడికల్ కళాశాలకు సమస్య ఉందని, ఎన్ఐఎ అధికారులు చెప్పినప్పటికీ పట్టించుకునే నాధుడే లేరన్నారు. నిబంధనల ప్రకారం ఎంత లోతు, ఎంత వెడల్పు తీసినటువంటి వివరాల సేకరణ కూడా చేయడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తవ్వుతున్నారు, దీనిపై ప్రత్యేక విచారణ జరగాలని, ఈ విచారణ ప్రభుత్వానికి ఎన్ని చెప్పినా వాళ్లు పట్టించుకోవడం లేదన్నారు. హైకోర్టులో వీళ్ళందరి పైన బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ ద్వారా ఆధారాలతో పిల్ దాఖలు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, ఖానాపూర్ మాజీ ఎంపీపీ, జిల్లా నాయకులు, పట్టణ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన కౌడిపల్లి మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామంలో ఆదివారం రోజున చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే కౌడిపల్లి పోలీసులు మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన గాండ్ల రవి 35 ఈనెల 9వ తేదీన పని నిమిత్తం ఇంటి నుండి బయలుదేరి సాయంత్రం సమయంలో మహమ్మద్ నగర్ నుండి ద్విచక్ర వాహనంపై కౌడిపల్లికి వెళుతుండగా డిసిసిబి బ్యాంక్ ఎదురుగా కుక్క అడ్డు రావడంతో తప్పించబోయి గాండ్ల రవి హైవే రోడ్డుపై ఉన్న డివైడర్‌కు ఢీకొట్టాడు, గాండ్ల రవికి తీవ్ర గాయాలు కావడంతో 108 సహాయంతో నరసాపూర్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం నారాయణ సూరారం హాస్పిటల్ తరలించారు 8 రోజులు చికిత్స అనంతరం ఈనెల 17వ తేదీన గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం గాన్ల రవి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని తల్లి గాండ్ల సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ముంబైలో నిర్వహించిన మారథాన్‌లో పాల్గొన్న సిద్దిపేట రన్నర్స్

**ప్రజాపక్షం/సిద్దిపేట:** ముంబైలో ఆదివారం నిర్వహించిన ముంబై మారథాన్ 2026 సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని విజయవంతంగా రన్ పూర్తి చేశారు. ఈసందర్భంగా మారథాన్‌లో పాల్గొన్న ప్రతినిధులు మాట్లాడుతూ ఏ ప్రాంతంలో మారథాన్ జరిగిన అందులో సిద్దిపేట రన్నర్స్ పాల్గొనటం జరుగుతుందన్నారు. ఇ 42.1 కిలోమీటర్లు రన్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారపు ఆలవాట్లతో పాటు వాకింగ్, జాగింగ్, యోగ, ధ్యానం లాంటివి చేయాలని తెలిపారు. ఫ్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉండాలన్నారు. మారథాన్‌లో పాల్గొన్న సిద్దిపేట రన్నర్స్ ఆసోసియేషన్ ప్రతినిధులు నూనేగాని రాజు, డాక్టర్ వీరన్న. కీసర రమేశ్. కిసర విజయకుమార్, గందే అశోక్, నిమ్మ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు వినూత్న ఆలోచన



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** కేజ్‌వీల్ ట్రాక్టర్లతో రోడ్లు దెబ్బతింటే జరిమానా విధిస్తామన్న అధికారుల హెచ్చరికల నేపథ్యంలో నిజాంపేటకు చెందిన రైతు గేరిగంటి స్వామి వినూత్నంగా ఆలోచించారు. తన పొలాన్ని దున్నేందుకు కేజ్‌వీల్ అమర్చిన ట్రాక్టర్‌ను రోడ్డుపై నేరుగా నడపకుండా, మరో ట్రాక్టర్ సాయంతో దానిని తరలించారు. హరితో కలిసి చేపట్టిన ఈ వినూత్న ప్రయోగం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. రోడ్డు దెబ్బతినకుండా మరో ట్రాక్టర్ సాయంతో తీసుకువెళ్లాలన్న ఆలోచన చేసిన రైతుని పలువురు అభినందించారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం

## డిసిసి ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్యాయకత్వంలో ప్రతి పేదవాడు అభివృద్ధి చెందుతున్నాడని సిద్దిపేట డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే దిశగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. అంతకు ముందు చిన్నకోడూర్ మండలం చౌడారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్ర నవీన్,దొంతర బోయిన లింగం, గడిచెర్ల విజయ్‌లు, డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కొరిమి రాజు, రెడ్డి మహేందర్ రెడ్డి, గణేశ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్ :** సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో 40 మంది లబ్దిదారులకు 18 లక్షల రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, ప్రాణాలు కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, వైద్య సహాయం కోసం ఎవరు ఆధైర్యపడవద్దని తెలిపారు. సిద్దిపేటలో అవసరం ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానన్నారు. సిద్దిపేట ప్రజలకు సేవ చేయడమే నా ధర్మం, నా బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి,డిసిసి మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, రాజ్‌బహదూర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, శాబుద్దీన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/రేగోడ్ :** మౌని అమావాస్య సందర్భంగా ఆదివారం రేగోడ్ మండలంలోని పలు ఆలయాల్లో పూజారి మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేగోడ్‌కు చెందిన శ్రీధర్ గుప్త ఆధ్వర్వలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మర్పల్లి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి సంగ్రామ్ మహారాజ్ హాజరై ప్రవచనాలు చెప్పారు. గున్న దత్తు ఆధ్వర్వలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరి తప్పు చేశా

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ముఖ్య అనుచరులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అప్పటి పరిస్థితుల వల్ల కాంగ్రెస్ లో చేరాల్సి వచ్చిందన్నారు. చేరినా ఏం లాభం జరుగలేదన్నారు. కాంగ్రెస్‌లో చేరి తప్పు చేశాను. మూడు సార్లు బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచా ఆందులోనే ఉండి ఉంటే బాగుండేది. ఇప్పటికైనా మించిపోయిందేమి లేదు. రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి అని మహిపాల్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరో వైపు ఇప్పటికే మహిపాల్‌రెడ్డి బిఆర్ఎస్ ముఖ్యనేతలకు టచ్‌లో ఉన్నారని అంటున్నారు. ఈ క్రమంలోనే తన అనుచరులను ఒక్కొక్కరిని కారెక్కిస్తున్నారని టాక్. త్వరలోనే గూడెం మహిపాల్‌రెడ్డి కూడా గులాబీ కండువా కప్పుకోవడం ఖాయమనే గుసగుసలు వినిపిస్తున్నాయి. పార్టీ ఫిరాయింపుల కేసులో మహిపాల్‌రెడ్డికి స్పీకర్ క్లీన్ చీట్ ఇచ్చారు. కాని ఇంకా సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. దీంతో ఏమైనా ఇబ్బందులు వస్తాయా? లేదా? అన్నది తేలాక మహిపాల్‌రెడ్డి తిరిగి గులాబీ పార్టీలోకి వెళ్తారన్న ప్రచారం జరుగుతోంది. దీనిపై కాంగ్రెస్ నేతలు ఏ విధంగా స్పందిస్తారోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# అమ్మవారిపేటలో సమ్మక్క సారలమ్మ జాతర

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** ఈ నెల 28 నుండి దామెరగుట్టల వద్ద గల అమ్మవారిపేట శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు జాతర చైర్మన్ కోడూరి భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 28న సాయంత్రం శ్రీ సారలమ్మ దేవత గద్దెకు వస్తుందని, 29న శ్రీ సమ్మక్క దేవత గద్దెకు వస్తుందని, 30న లక్ష్మి దేవతకు ఒడువాల బియ్యం సమర్పిస్తారని, 31 శనివారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలు వన ప్రవేశం చేస్తారని తెలిపారు. ఇట్టి జాతరకు వర్ధన్నపేట ఎంఎల్ఏ కెఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, దేవాదాయ శాఖ సహకారంతో జాతరలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం సుమారుగా 2 లక్షలకు పైగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తాగునీటి సౌకర్యం, బారికేడ్లు, పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యం, పోలీస్ భద్రత తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ధర్మకర్తలు దాసి రాందేవ్, నాగరాజు, హరినాద్, రాంమూర్తి, సంతోష్, ప్రకాష్, నక్క కొమురెల్లి, కాయిత రాజు, రాజారావు స్వామి, రాజ్‌కుమార్, మైదం శ్రీవిద్య, రాజయ్యతో పాటు దేవాలయ ఇఒ భాస్కర్ పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ ఆశయాలను కొనసాగిస్తాం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** ఎన్‌టిఆర్ ఆశయాలను కొనసాగించాలని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని టిడిపి గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ అధ్యక్షుడు పాశికంటి రమేష్ అన్నారు. ఆదివారం ఎన్‌టిఆర్ 30వ వర్ధంతి కార్యక్రమాన్ని 14వ డివిజన్ ఎన్‌టిఆర్ నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, ఎనుమాముల ఎన్‌టిఆర్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.

# కూడవెల్లి జాతరలో పోలీసుల ఓవరాక్షన్



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మౌని అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి గ్రామ పరిధిలోని ప్రసిద్ధిగాంచిన కూడవెల్లి పుణ్యక్షేత్రంలో కొలువుదీరిన రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ నేపథ్యంలో ఆలయ నిర్వాహకులు భక్తుల తాకిడికి సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారు. దేవాలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్ ఏర్పాటు చేయగా పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరించడం.. వారికి తెలిసిన వారిని క్యూ లైన్ లేకుండా దర్శనానికి పంపించడంతో ప్రశ్నించిన పత్రికా విలేఖరిపై దురుసుగా మాట్లాడడమే కాకుండా బయటకు నెట్టి వేశాడు. సమాజంలో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే జర్నలిస్టులకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్న కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల పక్షాన ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసు పేరిట ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచిస్తే కొందరు పోలీసులు వారి ఇష్టానుసారంగా వ్యవహరించడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

### అన్నం పరబ్రహ్మ స్వరూపం

**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలోని బోర్నాపురం గ్రామానికి చెందిన మడతపల్లి శ్రీలత మోహన్ ల కుమార్తె తేజశ్రీ జన్మదినోత్సవ సందర్భంగా పేద పిల్లలకు అన్నదానం చేయాలని మంచి గొప్ప ఆలోచనతో లివింగ్ అక్షయ ఫౌండేషన్ వారిని సంప్రదించి లివింగ్ అక్షయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఊర్లగొండ మురళి, ఎస్తేర్ రాణి వారికి ఆర్థిక సహకారం అందించి వారి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అంతటి గొప్ప అన్నాన్ని ఆకలితో ఉన్న నిరుపేద పిల్లలకు అందించమంటే స్వయంగా ఆ దైవానికి నైవేద్యం పెట్టడం లాంటిదే అది ఎంతో గొప్పది, అలాంటి సహకారాన్ని మా ద్వారా చేపించిన శ్రీలత మోహన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊర్లగొండ మురళి, ఎస్తేరు రాణి, జై భీమ్ రామ్మోహన్, మణి శ్రీరామ్, ఉమా మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** టిడిపి పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా జనగామ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కుమార్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్‌గౌడ్, సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## పి.ఈ.టి.ఏ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ :** నిర్మల్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను బీజేఎల్పీ నేత,నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తూ వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థుల శారీరక,మానసిక దృఢత్వానికి కృషి చేయాలని కోరారు. పి.ఈ.టి.ఏ సం ఘం జిల్లా అధ్యక్షుడు గుగ్లవత్ అం బాజీ,పట్టణ అధ్యక్షుడు సుంకరి సాయిలుతో పాటు బీజేపీ సీనియర్ నాయకులు నారాయ ణ రెడ్డి,జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు ఒడిసెల అర్జున్ పాల్గొన్నారు. అలాగే పట్టణ నాయకులు కమల్ నయన్, శ్రీరామోజు నరేష్,జుట్టు దినేష్,గంజి రాజు, పొతర్ల గణేష్,రాజేష్, విశల్,ఈర్ల విజయ్, దీక్షిత్ రెడ్డి, ఉదయ్, పి.ఈ.టి.ఏ సంఘం కార్యవర్గ సభ్యులు ఈ ఆవిష్కరణ పాల్గొని విజయవంతం చేశారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

**ప్రజాపక్షం/తానూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ(ఇందిరమ్మ)చీరలు పంపిణీలో భాగంగా మం డల కేంద్ర గ్రామపంచాయతీలో ఆదివారం సర్పంచ్ జాదవ్ సుగంధ బాయిమాధవరావు పటేల్,ఉప సర్పంచ్ ఫరూక్, గ్రూప్‌లో లేని మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.మాజీ సర్పంచ్ జాదవ్ మాధవరావ్ పటేల్,వార్డు సభ్యులు పవార్ సాయినాథ్, వాజీద్, షైబాజ్, గజానంద్, పండరి, రాంప్రసాద్, నాయకులు సోమేష్, లక్ష్మీన్, యోగేష్, నాగేష్, అలీఖాన్, అక్బర్, సోహెల్, ఐకెపి సిబ్బంది, దత్తాత్రి, మహిళలు, పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

### తొర్రూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేసిన మహనీయుడు కెసిఆర్

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**ప్రజాపక్షం, తొర్రూరు :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో త్వరలో రాష్ట్రంలో జరిగే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థుల విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందుందంటే దానికి కారణం కెసిఆర్ అని అన్నారు. తొర్రూరు మండలాన్ని మున్సిపాలిటీగా చేసి అభివృద్ధి చేసిన మహనీయుడు కెసిఆర్ అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసిందేమిలేదన్నారు. తొర్రూరు మున్సిపాలిటీలో ఉన్న 16 వార్డులకు 16 బిఆర్‌ఎస్ కైవసం చేసుకుంటుందని, దానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి మున్సిపాలిటీపై బిఆర్‌ఎస్ జెండా ఎగరవేయాలని కోరారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని దుబ్బ తండా సమీపంలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన వారికి ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు బిఆర్‌ఎస్ పార్టీలో చేరగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి పార్టీ కండువాలను కప్పి స్వాగతించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు, పాలకుర్తి, రాయపర్తి, కొడకండ్ల, పెద్దవంగర మండలాల బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి



ప్రజాపక్షం/రఘునాథపల్లి: టీడీపీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఏపీ మాజీ సీఎం నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో టీడీపీ మండల అధ్యక్షుడు బొక్కా రామచంద్రయ్య (చంద్రబాబు) ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి టీడీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ ఉమాదేవి రాజీవ్‌లను టీడీపీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు మల్లేశం, నర్సయ్య, జహంగీర్, మండల కార్యదర్శి నర్సింగరావు, ఎన్టీఆర్ అభిమానులు, మాజీ సర్పంచ్ అంజన్న, ఉప్పలయ్య, యాకూబ్, జిల్లా నాయకులు తానాజీ, శ్రీనివాస్, యాదగిరి, శ్రీహరి, మల్లేశం, దశరథ, యాదగిరి, నాగేష్, శ్రీనివాస్, వెంకటస్వామి, బుచ్చన్న, శంకు, వంశీ, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన రాబిన్ హుడ్ ఆర్మీ



**ప్రజాపక్షం/గూడూరు :** చలితో ఇబ్బంది పడుతున్న వృద్ధులకు రాబిన్‌హుడ్ ఆర్మీ హైదారాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పార్టీ మీదగూడెం గాజుల గట్టు గ్రామంలో దుప్పట్లను పంపిణి చేశారు.ఈసందర్భంగా సుమారు 45 పైగా దుప్పట్లను డిల్లి పబ్లిక్ స్కూల్ సహకారంతో పంపిణి చేయడం జరిగింది.ఈకార్యక్రమం పూర్తిగా సేవా భావంతో హైదారాబాద్ కు చెందిన వ్యక్తి గత దాతలు డిల్లీ పబ్లిక్ స్కూల్ సహకారంతో నిర్వహించడం జరిగిందని చలి కాలంలో గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు అవసరమైన మౌలిక సహాయాన్ని అం దించి మానవ విలువలను బలపరచడమే కార్యక్ర మం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఈకార్యక్రమానికి హైదారాబాద్ చెందిన రాబిన్ హుడ్ ఆర్మీ గ్రామీణ గిరిజన ప్రతినిధి భూసారపు రమేష్ హాజరై మాట్లాడుతూ గ్రామస్తులతో మమేకమై సేవా కార్యక్రమాన్ని ముందుం డి నడిపించారు. కార్యక్రమంలో భూసారపు శశికుమార్ ఎలికట్టె వెన్న పడిగే రమేష్ బట్టు సుధీర్ కామగాని చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువాడి ఆత్మ గౌరవానికి ఎన్టీఆర్ ప్రతీక

టిడిపి భూపాలపల్లి ఇంచార్జి మొక్కిరాల జనార్ధన్ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తెలుగు జాతి గౌరవాన్ని నలుమూలల చాటి చెప్పిన కారణజన్ముడు, యుగపురుషుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టిడిపి భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ మొక్కిరాల జనార్ధన్ రావు కొనియాడారు. ఆదివారం టిడిపి ఉమ్మడి తెలుగురాష్ట్రం ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి భూపాలపల్లి నియోజకవర్గం భాధ్యులు జనార్ధన్ రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనార్ధన్ రావు మాట్లాడుతూ తెలుగోడి ఆత్మ గౌరవం కోసం రాజకీయ పార్టీని స్థాపించి సంచలనం సృష్టించిన నాయకుడు తెలుగు వాడి ఆత్మ గౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని అన్నారు. విద్య, వైద్యం పక్కా ఇండ్లు వృద్ధాప్య పింఛన్ ఉచిత కరెంటు ఘనత నందమూరి తారక రామారావు దేనని, ఎన్టీఆర్ ఆశయాల కోసం పని చేయాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జనార్ధన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో అందె భాస్కరాచారి, నగేష్, వరంగల్ పార్లమెంట్ కార్యదర్శి, బయ్యాన మహేందర్ జిల్లా నాయకులు ఫాల్గుణ, తెలుగు యువత నాయకురాలు, స్వామి తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/గూడూరు :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాన్ని హరిచంద్రతండా సర్పంచ్ సుమిత్ర వీరన్ననాయక్ ఆదివారం పరామర్శించారు. వివరాల్లోకి వెళితే గూడూరు మండలం హరిచంద్రతండాకు చెందిన బోడతారు తల్లి బోడ బన్నీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా టిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈసందర్భంగా సర్పంచ్ సుమిత్ర వీరన్ననాయక్ మాట్లాడుతూ బన్నీ మృతి కుటుంబానికి తీరని లోటని ఆమె అన్నారు.ఈకార్యక్రమంలో బోడ రాజు ధర్మసోత్ శిరిష కొర్ర బాలు నాయకులు పాల్గొన్నారు.

# మార్బుల్స్, టైల్స్, పాలీష్ కార్మిక సంఘం అధ్యక్షుడి ఎన్నిక



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** తెలంగాణ మార్బుల్స్, టైల్స్, పాలీష్ కార్మిక సంఘం జనగామ నూతన కమిటీని పూర్వ కమిటీ అధ్యక్షుడు, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరక్టర్ పర్వ సిద్దేశ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా తెలంగాణ మార్బుల్స్, టైల్స్, పాలీష్ కార్మిక సంఘం జనగామ కమిటీ గౌరవ అధ్యక్షునిగా, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరక్టర్ సిద్దేశ్‌ను సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోగా, అధ్యక్షునిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా ఆర్ రాజు, ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ ఆజమ్‌ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు కాంతల పాపిరెడ్డి మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదివారం వారి ఇంటికి చేరుకొని వారి కుటుంబసభ్యులు జైపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సమ్మిరెడ్డి లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వారి వెంట కుటుంబ సభ్యులు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లారెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, మొగిలి శ్రీనివాస్, మార్క వేణు, లక్ష్మారెడ్డి, సాంబరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సమ్మిరెడ్డి, రెడ్డి గణపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లా మారదు

### రాజకీయ లబ్ధి కోసమే జిల్లా మార్పు ప్రచారం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మారుతున్న వదంతులను ప్రజలు ఎవరు నమ్మరాదని, జిల్లా కు ఎలాంటి మార్పు లేదని, ఇది కేవలం ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలని జిల్లాకు ఎలాంటి డోకా లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యనారాయణ రావు మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందడం కోసం ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఎత్తుగడలని అన్నారు. జిల్లా ప్రజలు ఎలాంటి ఆందోళన చెందరాదని,జిల్లా మార్పు జరగదని, ఇలాంటి చౌకబారు ప్రచారాలు చేసి లబ్ధి పొందాలని చూస్తున్న జిల్లా ప్రజలు తప్పకుండా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతిపక్ష టిఆర్ఎస్ కు తప్పకుండా తాగిన బుద్ధి చెప్తారని సత్యనారాయణ రావు తెలిపారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అప్పం కిషన్, దాట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.